# టైత్రరజం

## (మనిషి కతలు)

-డా. దేవరాజు మహారాజు

మనిషి సిపాయి ఉద్యోగంలో చేరాడు. సంతృప్తి కలగలేదు. పైవాళ్ల అడుగులకు మడుగులొత్తుతూ క్రమక్రమంగా మెట్లెక్కాడు. సంతృప్తి కలగలేదు. సైన్యాధ్యక్షుడయ్యాడు. సంతృప్తి కలగలేదు. ఇంకా ఏదో కావాలని తీరని వాంఛ. కీర్తి కండూతి. తన మీద అధికారం చలాయించే ఈ మంత్రి ఎందుకూ? అతణ్ణి పడదోస్తే తనే మంత్రి కావొచ్చు. అప్పుడు చేతిలోకి మరికొన్ని కళ్లాలు వస్తాయి. గాడిదలా నడుస్తున్న తన జీవితం, రేసు గుర్రంలా పరుగెడుతుంది- అనుకున్నాడు. తన సైనిక బలంతో మంత్రిని బెదిరించి మంగళగిరి హూన్యాలకు వంపాడు. మంత్రిని అవినీతివరుడన్నాడు. దుర్మార్గుడన్నాడు. లంచగొండి అన్నాడు. తనేమిటో ఆలోచించుకోలేదు. మంత్రి పదవి అధిష్ఠించాడు. సీటు బాగుందని అనిపించినా సంతృప్తి కలగలేదు.


మనిషి పైకి చూశాడు. పైన రాజుగారు కనిపించారు. తన మీద అధికారం చేసేందుకు ఆయనెందుకూ అనుకున్నాడు. ఆయనక్కూడా ఉద్వాసన పలికితే తనే రాజు కావచ్చు కదా! అనుకున్నదే తడవుగా దాన్ని ఆచరణలో పెట్టాడు. ఓ రోజు పొద్దున్నే లంగోటి కట్టుకుని వస్తాదులా తొడలు చరుచుకుంటూ రాజుగారి అంతఃపురంలోకి వెళ్లాడు. రాజుగారి ఎదుట బింగీలు తీసి చూపాడు. ఛాతీ చరుచుకుని చూపాడు. రాజ్యంలోని సైనిక బలమంతా తన చేతిలోనే ఉందని కండలు తిప్పి చూపాడు. కండరాలు కదిలించి చూపాడు. ముసలి రాజు భయపడ్డాడు. చెప్పినట్టు వింటే వేళకు తిండి, గుడ్డా దొరుకుతాయన్నాడు. లేకపోతే భూమి మీద నూకలు చెల్లినట్లేనన్నాడు. రాజు పలాయనం చిత్తగించాడు.

మనిషి మనసులో వికటాట్టహాసం చేశాడు. మనిషి మనసులో ఎగిరి గంతేశాడు. మనిషి మనసులో దొమ్మరి గడ్డలు వేశాడు. పైకి మాత్రం గంభీరమైన ముద్ర ప్రదర్శించాడు. తనమీద అకస్మాత్తుగా కూలిన బాధ్యత గురించి చెప్పాడు. రాజ్యం నిండా బూజులు వేళ్లాడుతున్నాయన్నాడు. తను బూజులు దులపడానికే వచ్చానని చెప్పాడు. బూజులు దులపడం తనొక్కడికే చేతనవునని అన్నాడు. సంతృప్తి కలగలేదు.

మనిషి మళ్లీ పైకి చూశాడు. పైన అల్లా తప్ప ఇక రాజ్యంలో తనను ఎదిరించే వారు లేరు. తన మీద అధికారం చలాయించే వారు లేరు- అని గ్రహించి కొంత నిదానించాడు. చెమటలు తుడుచుకుని, ఊపిరి పీల్చుకున్నాడు. అయినా సంతృప్తి కలగలేదు. అప్పుడు నిదానంగా రాజ్యాన్నంతా తేరిపార చూసుకున్నాడు. అతని గుండె గుభేలుమంది. రాజ్యంలో చాలామందికి మనిషి ముఖాల్లేవ్. మతం ముసుగులు వేసుకుని కొందరు, జంతు ముఖాలు అతికించుకుని కొందరు, మెదళ్లలో తుపాకులు మొలిపించుకుని కొందరు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నారు. ప్రపంచాన్ని కసికసిగా పొడిచి, రక్తసిక్తం చేస్తున్నారు. బురదలో నడిచినట్లు మానవుల మాంసంలో నడుస్తున్నారు. వాళ్లను ఎదిరించడం కష్టమని తోచింది మనిషికి- కొంతకాలం వాళ్లకు వంత పాడక తప్పదనుకున్నాడు. అందుకే మా వాళ్లంతా జిహాదీలన్నాడు. మా మతమంతటి స్వచ్ఛమైన మతం ప్రపంచంలో ఎక్కడా లేదన్నాడు.

జరిగిందనుకున్నాడు మనిషి. అదంతా తన గొప్పతనమేననుకున్నాడు. చుట్టుపక్కల రాజులు నవ్వుకున్నారు.

మనిషికి సంతృప్తి కలగలేదు. అసూయ, అసహనం, అసంతృప్తి వాడి జన్మహక్కు. అటువైపు సమస్య తీరినట్లయింది. ఇటువైపు సమస్యలోకి వద్దామనుకున్నాడు. ఇటువైపు దేశం సహనానికి



మనిషికి సంతృప్తి కలగలేదు.

మనిషికి పక్క రాజ్యంలోని మంచుకొండల్లోంచి సుత్తిదెబ్బలు వినిపించాయి. ఆ పక్క రాజుకి శిల్పాల ముఖాలు చెక్కేయడం సరదా. తుపాకులు పెట్టి కాల్చేయడం సరదా. ఆడవాళ్లను నాలుగ్గోడల మధ్య సజీవ సమాధి చేయడం సరదా. వాళ్లతో సరదా చేయడం మాత్రమే సరదా. మనుషుల్ని మనుషుల కన్నా హీనంగా చూడడం సరదా. మనుషుల్ని కాల్చుకు తినడం సరదా. మనుషుల్ని కాలుస్తున్న వాసనకు మనిషి బెంబేలెత్తాడు.

పక్క రాజు పొగరు చక్రవర్తి అణచదలిస్తే, తను సహాయపడతానని ప్రకటించాడు మనిషి. చక్రవర్తి పోషణలోనే వాడు అలా తయారయ్యాడన్నది మరిచాడు. చక్రవర్తి చాలా బలవంతుడు. పక్క రాజ్యాన్ని చూస్తుండగా భస్మం చేశాడు. (కొండల్ని తవ్వాడు కానైతే ఎలకని పట్టలేకపోయాడు) అదంతా తన మాట మీదే

ప్రతీక. దాన్ని కొల్లగొడదామనుకున్నాడు మనిషి. ఓపిక గల దేశమే గానీ, చేతగాని దేశం కాదని అర్థం చేసుకోలేకపోయాడు. పక్కరాజ్యం రాజసౌధం మీదికి పెంపుడు గూండాల్ని పంపాడు. వాళ్లు నిముషంలో చచ్చారు. ఏమిటిది? అని

అడిగితే తనది న్యాయమైన పోరాటమన్నాడు. ప్రపంచ దేశాలన్నీ మొట్టికాయలు వేశాయి. తనది స్వాతంత్ర్య పోరాటమన్నాడు. వాడి తెలివి తక్కువతనానికి ప్రపంచం పగలబడి నవ్వింది.

వాళ్లు మా కిరాయి గూండాలని గ్యారంటీ ఏమిటి? రుజువు తెండి ఆలోచిస్తా-నన్నాడు.

నువ్వు మనిషివేనా? మనిషివేనని రుజువేమిటి?- అని అడిగారు పక్క రాజ్యంలోని ప్రజలు. వాళ్లు ఇంకా చాలా అడిగేవారే. కానీ నీతి తప్పిన వాడిని పట్టుకుని ఏమడిగితే ఏం ప్రయోజనం? అనుకున్నారు.

మనిషి అదృష్టంకొద్దీ అప్పుడే మరో దేశంలో రాజుల సభ జరిగింది. తను సింహాసనం మీదున్నాడని గుర్తుకు రాగానే మనిషి తెల్లటి శాంతి ముసుగు కప్పుకుని, అర్జంటుగా అక్కడ వాలాడు. వీడు రాజు వేషం వేసుకొచ్చిన సిపాయి అని ఇతర రాజులందరూ గుర్తుపట్టారు. తనూ ఒక మనిషిలా తనూ ఒక రాజులా ప్రవర్తించాలని మనిషి చాలా ప్రయత్నించాడు.

పక్క రాజ్యం ప్రతినిధి ఎప్పుడూ తలెత్తుకు తిరిగేవాడు. తన కుప్పిగంతులకు భయపడని వాడు. సహనం, సహృదయత గలవాడు. మనిషి తన పంథా మార్చుకోక తప్పదనుకున్నాడు. పక్క రాజ్యం ప్రతినిధి కాళ్ల మీద పడి మోసంతో నమ్మిద్దామనుకున్నాడు. కానీ ప్రపంచమంతా గమనిస్తోంది కదా అని మొహమాటపడ్డాడు. అవసరం లేకపోయినా వెళ్లి చేతులు పట్టుకున్నాడు. పక్క రాజ్యం ప్రతినిధి గొప్పవాడు గనక, గొప్ప సాంస్కృతిక నేపథ్యం ఉన్నవాడు గనక, గొప్ప ప్రజాస్వామిక విలువలకు ప్రతినిధి గనక చిరునవ్వుతో స్వీకరించాడు. కానీ వెంటనే నీలోని జంతువుల్ని, నీ దేశంలోని జంతువుల్ని అదుపులో పెట్టుకుంటే మంచిది. లేకపోతే నీ దేశాన్ని దొంగ గొడ్లను కట్టేసే బందెల దొడ్డి చేస్తాం జాగ్రత్త!! అని అందరి ముందే హెచ్చరికలతో చెంప ఛెళ్లుమనిపించాడు.

తను సిపాయి, సైన్యాధ్యక్షుడు, మంత్రి, రాజు అన్నీ అయివుండి కూడా ఎదుటివాడి విలువ ముందు విలువలేని వాడినయ్యానే- అని విలవిలలాడిపోయాడు మనిషి.

పక్క రాజ్యం ప్రతినిధి తాను తన్నించిన కార్గిల్ తన్నుల్ని గుర్తు చేశాడు. ఆగ్రా తాజ్‌మహల్ ముందు వేసిన కనకపు సింహాసనాన్ని గుర్తుచేశాడు. మనిషికి ముఖం ఎక్కడ దాచుకోవాలో తెలియలేదు.

టెర్రరిజం ఎక్కడ వున్నా, ఎలా వున్నా, ముసుగు వేసుకున్నా, అమాయకత్వం నటించినా, అతితెలివి ప్రదర్శించినా వదిలేది లేదని- ఆయన మరీ తీవ్రంగా గర్జించాడు. మనిషి బింకంగా ఊపిరి బిగబట్టుకుని దిక్కులు చూశాడు. పెద్దమనిషి నవుదామని తాపత్రయపడితే ఇంత ఘోరంగా విలువ పోయిందేమని మనిషి ఆలోచనలో పడ్డాడు.

ఒక క్రమం, ఒక పద్ధతి లేకుండా ఈ స్థాయికి తను ఎలా వచ్చాడూ? అసలు తనను మించిన టెర్రరిస్టు ఎవడూ? శాంతి గురించి, మానవ హక్కుల గురించి, విలువల గురించి మాట్లాడే అర్హత తనకు ఉందా? అని వాడు ప్రశ్నించుకోలేదు. ప్రపంచ పౌరులందరూ మనిషి ముఖం మీద కాండ్రించి ఉమ్మేశారు. అయినా మనిషికి సంతృప్తి లేదు.

మనిషి జీవితంలో దేన్నో అన్వేషిస్తూ, దేనికోసమో బతుకుతూనే ఉన్నాడు.

○

## ఆకాశ హర్మ్యాలు

అయిదు రూపాయల
కాంపిటీషన్ కార్డులు
పది రూపాయల
సిండికేట్ లాటరీ టిక్కెట్లు
వంద రూపాయల స్టేక్‌ల
మూడుముక్కలాట
వెయ్యి రూపాయలు వెచ్చిస్తూ రేసింగ్
ఇవే పునాదులుగా
ఆకాశ హర్మ్యాలు
నిర్మించుకుంటున్నారు
ఏ ఒసామాబిన్ లాడెన్
వీటిని నేలమట్టం చేయలేదు!

*-తాజీ ప్రసాద్*